తిరుపతిలో ఘనంగా విశాలాంధ్ర వార్షికోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : విశాలాంధ్ర 71వ వార్షికోత్సవం గురువారం తిరుపతిలో ఘనంగా జరిగింది. విశాలాంధ్ర విజ్ఞాన సమితి సభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి కేక్‌కట్‌చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా ఏడు దశాబ్దాలుగా నిర్విరామంగా విశాలాంధ్ర పత్రిక నడుస్తోందన్నారు. పేద బడుగు, బలహీన వర్గాలకు అండగా వుంటూ అభ్యుదయ భావజాలాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళి చైతన్యం తీసుకొస్తోంది అన్నారు. పోటీ ప్రపంచంలో విశాలాంధ్రలాంటి పత్రికను పాఠకులు, ప్రకటనకర్తలు ఆదరించాలని కోరారు. విశాలాంధ్ర సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్రబ్యూరో డాక్టర్‌ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ సుబ్బారాయుడు, విలేకరులు పరుశురాం,విజయ్,రాధాక్రిష్ణ,సీపీఐజిల్లాకార్యవర్గ సభ్యులు కుమార్‌రెడ్డి,రాధాకృష్ణ, నగర కార్యదర్శి విశ్వనాథ్, డప్పు కళాకారుల సంఘం రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసులు, ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి ట్రస్ట్ నిధుల వినియోగంపై

పీఠాధిపతుల ప్రశంసలు

- శ్రీవాణి ద్వారా 8.25 లక్షల మంది భక్తులకు దర్శనం

విశాలాంధ్ర - తిరుమల : సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా గిరిజన,ఎస్సీ,మత్స్యకార, ఇతర వెనుకబడిన గ్రామాల్లో శ్రీవాణి ట్రస్టు నిధులతో టీటీడీ ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల పునరుద్ధరణ చేయడం అభినందనీయమని పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు ప్రశంసించారు. టీటీడీ ధర్మప్రచారం కోసం ఏర్పాటుచేసిన శ్రీవాణి ట్రస్టుపై రాజకీయ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేయడం తగదని విశ్వహిందూ పరిషత్ సెంట్రల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు రాఘవులు హెచ్చరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి వీరు మీడియా సమావేశం నిర్వహించి శ్రీవాణి ట్రస్టుపై కొందరు చేస్తున్న ఆరోపణలను ఖండించారు.ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ సనాతన ధర్మంలో కీలకమైన దేవాలయం సమాజ సంక్షేమ కేంద్రమని చెప్పారు. పురాతన కాలంలో ఆలయం ధర్మశాల, వేదశాల, భోజనశాల, యోగశాల, వైద్యశాల, మల్లశాల, గోశాలగా ఏడు ప్రధాన బాధ్యతలను నిర్వహించేదని తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ధార్మిక సంస్థ టీటీడీపై నిరాధారమైన ఆరోపణలు చేయడం వల్ల కోట్లాది మంది భక్తుల మనోభావాలు, విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. తాము శ్రీవాణి ట్రస్టు అకౌంట్లను పరిశీలించామని, ఒక్క పైసా కూడా దుర్వినియోగమయ్యే అవకాశం లేదని చెప్పారు. ఎవరికైనా సందేహాలుంటే నేరుగా తిరుమలకు వచ్చి శ్రీవాణి ట్రస్టు రికార్డులను, అకౌంట్లను పరిశీలించి నివృత్తి చేసుకోవచ్చని తెలియజేశారు.అదేవిధంగా, శ్రీనివాసమంగాపురంలోని లలితా పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి, కడపలోని బ్రహ్మంగారి మఠం మఠాధిపతి విరజానందస్వామి, హైదరాబాదుకు చెందిన హనుమత్ పీఠం పీఠాధిపతి దుర్గాప్రసాద స్వామి మాట్లాడుతూ శ్రీవాణి నిధులు దుర్వినియోగం అవుతున్నాయని వస్తున్న ఆరోపణలపై వాస్తవాలు తెలుసుకునేందుకు తిరుమలలో ఈవోను కలిశామన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఎంతమంది దర్శించుకున్నారు, ఎక్కడెక్కడ ఆలయాలు నిర్మాణం జరుగుతోంది, ట్రస్టు నిధులు ఏయే బ్యాంకుల్లో ఉన్నాయి, వడ్డీ ఎంత వచ్చింది తదితర వివరాలను ఈవో తెలియజేశారని చెప్పారు. ఈ వివరాలు పరిశీలించాక తమకు ఎంతో సంతోషం కలిగిందని, నిధులు దుర్వినియోగమయ్యే అవకాశమే లేదని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తే హిందూ ధర్మం పట్ల భక్తుల విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉందన్నారు. హైదరాబాదుకు చెందిన సోలిస్ ఐకేర్ ఎండి రామాంజనేయులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా సామాన్య భక్తుడిగా తిరుమల శ్రీవారిని దర్శించుకుంటున్నానని, శ్రీవాణి ద్వారా కూడా పలుమార్లు దర్శనానికి వెళ్లానని చెప్పారు. శ్రీవాణి ట్రస్టు అకౌంట్లను పరిశీలించాక తనకు ఉన్న సందేహాలన్నీ తొలగిపోయాయని, భక్తులు ఇస్తున్న విరాళాలతో వెనుకబడిన ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం జరుగుతోందని వివరించారు. టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టు నిధుల వినియోగంపై భక్తులకు ఎవరికైనా సందేహాలుంటే నేరుగా టీటీడీని సంప్రదించి వివరాలు పొందవచ్చున్నారు. నిరాధారమైన ఆరోపణలను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. నాలుగేళ్లలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో 8.25 లక్షల మంది శ్రీవాణి ట్రస్టు ద్వారా స్వామివారిని దర్శించుకున్నారని చెప్పారు. ఎన్నో నియమనిబంధనల ప్రకారం ట్రస్టు ఏర్పాటు అవుతుందని, ఇంతమంది భక్తులకు రసీదులు ఇవ్వకపోతే మిన్నకుంటారా అని ప్రశ్నించారు. విరాళానికి, దర్శన టికెట్‌కు వేరువేరుగా రసీదులు వస్తాయని చెప్పారు. ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను పూర్తిగా తెలుసుకోవాలని, లేనిపక్షంలో కోట్లాది మంది భక్తులు విశ్వాసం దెబ్బతింటుందని అన్నారు.మీడియా సమావేశంలో విహెచ్‌పి, ఆర్‌ఎస్‌ఎస్, పతంజలి సంస్థల ప్రతినిధులు శ్రీధర్ రావు, మురళి, దీపక్ రెడ్డి, శ్రీనివాస్, సుబ్బన్న, సురేష్, కుమారస్వామి, టీటీడీ విజివో బాలిరెడ్డి, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ

విశాలాంధ్ర -చిత్తూరు: పార్లమెంట్ సమావేశాల్లో షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించా కల్పించాలని ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం చిత్తూరులో ఆయన విలేకరులతో మాట్లా డుతూ వర్గీకరణ విషయంలో బిజెపి నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపిం చారు.ఆంధ్ర రాష్ట్రం నుండే వర్గీకరణ ఉద్యమం ప్రారం భమైం దని, అయితే పాలకులు వర్గీకరణ విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నట్లు చెప్పారు. వర్గీకరణచేసి పెద్ద మాదిగ అనిపించు కుంటానని చెప్పిన మాటకు చంద్రబాబు నాయుడు కూడా కట్టుబడి ఉండాలన్నారు. స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడా ప్రతిపాదన చేశారని అయితే ఈ విషయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకో మౌనంగా ఉన్నారన్నారు.వర్గీకరణ విషయంలో చంద్ర బాబు నాయుడు ఇచ్చి మాటను తప్పరన్నారు తెలుగుదేశం, వైసిపి, బిజెపి పార్టీలకు వర్గీకరణ విషయంగా చిత్తశుద్ధి లేదన్నారు అన్ని పార్టీలు వర్గీకరణ విష యంగా సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు. వర్గీకరణకు అందరూ సహకరించాలి లేనిపక్షంలో దేశవ్యాప్తంగా వర్గీకరణ కోరుకునే శక్తులందరిని ఒక తాటిపైకి తీసుకొస్తాం ఉద్యమానికి శ్రీకారం చుట్టుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి వర్గీకరణపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూలై 3న హైదరాబాదులో జరగనున్న జాతీయస్థాయి మహాసభలో మాదిగలు , అనుబంధ సంఘల నాయకులు కార్యకర్తలు తరలిరావావాలని పిలుపు ఇచ్చారు.

నారా లోకేష్ ను కలసిన ఎస్సీవీనాయుడు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను గురువారం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడు కలిశారు. ఈయనతో పాటు మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య, ఆయన కుమారుడు సత్రవాడ ప్రవీణ్ కూడా ఉన్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ పాదయాత్రకు సంఘీ ఖ్భావం తెలియచేయడానికి శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, సత్రవాడ మునిరామయ్య వెళ్లారు. వీరిద్దరూ తాజా రాజకీయ పరిస్థితులపై నారాలోకేష్‌తో చర్చించారు. శ్రీకాళహస్తిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. కాగా ఎస్సీవీనాయుడు 'యువగళం'లో పాల్గొన్నందుకు ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

30 లోపు వడ్డీ లేకుండా పన్నులు చెల్లింపుకు అవకాశం

- పురపాలక సంఘు కమిషనర్ బాలాజీనాయక్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పురపాలక సంఘము పరిధిలోని ప్రజలు తాము చెల్లించవలసిన ఆస్తి పన్నులు (ఇంటి పన్నులు), ఖాళీ జాగా పన్నులు, నీటి చార్జీలు 2023-24 మొదటి అర్ధ సంవత్సరమునకు వడ్డీ లేకు ండా ఈ నెల 30వ తేది లోపు చెల్లించవచ్చునని కమిషనర్ బి.బాలాజీనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీకాళహస్తి పట్టణ పుర ప్రజలు శ్రీకాళహస్తి పురపాలక సంఘమునకు చెల్లించవలసిన ఆస్తి పన్నులు (ఇంటి పన్నులు), ఖాళీ జాగా పన్నులు, నీటి చార్జీలు 2023-24 మొదటి అర్ధ సంవత్సరమునకు వడ్డీ లేకుండా ఈ నెల 30 లోగా చెల్లించవచ్చునని, అట్లు చెల్లించనచో జూలై ఒకటో తారీకు నుండి వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుందని చెప్పారు. కావున, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని వెంటనే పన్నులు చెల్లించవలసిందిగా మునిసిపల్ కమిషనరు బి. బాలాజీ నాయక్ కోరారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డిపో మేనేజర్ వారు చొరవతో పురపాలక సంఘమునకు చెల్లించవలసిన వడ్డీ లేకుండా పన్నులు చెక్కు రూపేన రూ. 2,50,000లను రెవెన్యూ అధికారి వి.ఏం.వి. నారాయణ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవికాంత్, బాల చంద్రయ్య, అడ్మిన్ కార్యదర్శి ఎస్. తస్లీమ్లకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వారికి కమిషనరు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధముగా పట్టణములోని వర్తక, వాణిజ్య సముదాయముల వారు, ప్రభుత్వ సంస్థలు, ఇంటి యజమానులు పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించవలసినదిగా కోరారు.

పార్టీ విజయానికి కృషి చేయండి

- నాయకులకు, కార్యకర్తలకు బొజ్జల బృందమ్మ పిలుపు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అధికారంలోకి రానున్నది తెలుగుదేశం పార్టీయేనని, శ్రీకాళహస్తిలో తెలుగు దేశం పార్టీ గెలుపుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బొజ్జల బృందమ్మ పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిపూడి విజయకుమార్, పాల సొసైటీ మాజీ చైర్మన్ మునిరాజ నాయుడు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బాలయ్య, రమేష్ ,అనూష,లక్ష్మమ్మ, సులేమాన్, చాన్ బాషా, మురళి తదితరులు పాల్గొన్నారు.

సరైన స్థలం చూపందే ఖాళీ చేయం

విశాలాంధ్ర-కోట: వ్యాపారానికి సరి అయిన స్థలం చూపందే ఖాళీ చేసే ప్రసక్తే లేదని పట్టణపరిదిలోని ఆర్ ఆర్ టి సెంటర్ వద్దనున్న రోడ్డు మార్జిన్ బాధితులు గురువారం అధికారుల చర్యలపై అడ్డుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత 50 సంవత్సరాలు పైగా ఈ ప్రాంతంలో వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని అయితే కోట-తూపిలి పాలెం రోడ్డు విస్తరణలో భాగంగా తమను ఖాళీ చేయాలని గత రెండు నెలలుగా అధికా రులుఆదేశాలు ఇస్తున్నారని దీంతో బాధితులు ఆవేదనవ్యక్తం చేశారు.ఈ క్రమంలో బాధితులతో మాట్లాడి, ఖాళీ చేయించే ప్రయత్నంలో బాధిత నివాసప్రాంతానికి వచ్చిన అధికారులను బాధితులు చుట్టుముట్టారు.గత50 ఏళ్లకు పైగా ఇక్కడే వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న తమను ఇబ్బందులకు గురిచేయకుండా వ్యాపారాలు చేసునేందుకు వీలైన స్థలాలను ఇప్పించాలని కోరారు.

జగనన్న సురక్షను ప్రజలకి చేరువ చేయ్యాలి : దామోదర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలకు వివరించి, అర్హులైన ప్రజలకి లబ్ధి చేకూర్చాలని ఎంఎల్ఓ ప్రసాద్ అన్నారు. జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమాలపై సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు అవగాహన కల్పించే కార్యక్రమం ఇందిరా నగర్, కాంబాకం సచివాలయం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనవరదయ్యపాలెం ఎంపీపీ భర్త దామోదర్ రెడ్డి రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు మాట్లాడుతూ శుక్రవారం మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనమందరం బాధ్యతగా తీసుకొని ప్రజలకు చేరువ చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని వివరిస్తూ రాష్ట్ర మొత్తం రాష్ట్ర ప్రభుత్వం రకరకాల పథకాలు ఇస్తున్నప్పటికీ పథకాల కి అవసరమైన అటువంటి రకరకాల సర్టిఫికెట్స్ ప్రజల దగ్గర ఉండకపోవడం వలన కొంతమంది పథకాలకు అర్హులై ఉండి కూడా లబ్ధి పొందలేక పోతున్నారని, ప్రతి మనిషికి, ప్రతి కుటుంబానికి అత్యంత ముఖ్యమైన సర్టిఫికెట్స్ అన్నీ కూడా ఉచితంగా ఇవ్వడం కోసం ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. ప్రధానంగా 11 రకాల సేవలు, ధ్రువీకరణ పత్రాల జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలై 1 నుంచి సచివాలయాల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహిం చనున్నామని, వలంటీర్లతో పాటు సచివాలయాల సిబ్బంది ఈ నెల 24 నుంచే ఇంటింటికీ వెళ్లి ఈ కార్యక్రమం గురించి వివరించాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత %శ్రీ%ధ్రువీకరణ పత్రాల జారీకి వినతులను సేకరించాలన్నారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్టు డెస్కు వేర్వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. ఏ రోజు ఏ సచివాలయం పరిధిలో క్యాంపు నిర్వహిస్తున్నారో ముందస్తుగా ఆయా ప్రాంత ప్రజలందరికీ తెలిసేలా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రధానంగా కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, భూకొనుగోలు అనంతరం ఆన్లైన్లో నమోదు, ఆన్లైన్లో భూవి వరాల నమోదులో మార్పులు చేర్పులు, వివాహ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్కార్డులో మొబైల్ నంబర్ అప్డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్సీ), కొత్తరేషన్ కార్డ్ లేదా రేషన్ కార్డ్ విభజన వంటి సేవలు సర్వీసు చార్జీలు లేకుండా అందించనున్నమని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం రాజు,ఇంచార్జి ఈఓపిఆర్డి బసిరెడ్డి,జడ్పీటీసీ వెంకటేశ్వర్లు,,జెసిఎస్ కన్వీనర్ కే వెంకటయ్య,చిన్న ,చంద్రారెడ్డి,వినోద్,సల్లా వీరభద్ర య్య,దీప,అబ్దుల్ మజీద్,వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్, బందిల సురేష్,నరేంద్ర ,విఆర్ఓ మధుసూదన్,పంచాయతీ కార్యదర్శి హరిప్రియ, తిరుమల,పరిధిలోని సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,పలువురు గృహ సారధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి అర్థం చెపుతానని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు,చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు.రాబోయే ఎన్నికల్లో నిండు మనసుతో ఆశీర్వాదించాలని కోరారు.నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,దుష్టశక్తులు పాలన నుంచి ప్రజలను కాపాడుకుంటానని పులివర్తి నాని పేర్కొన్నారు.తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయితీలో చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు,చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని చేపట్టిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 34వ రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు.టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.యువగళంతో నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి అందించి 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తామని తెలిపారు.అన్నదాతలకు ఏటా రూ. 20 వేల చొప్పున అందించి రైతులకు అండగా నిలుస్తామని చెప్పారు. సంపద సృష్టించడం తెలిసిన వారికే సంక్షేమం విలువ తెలుస్తుందని అన్నారు. చంద్రబాబు విజన్ 2020తో నాడు సృష్టించిన సంపద.. నేడు హైదరాబాద్ నగరాన్ని, డ్వాక్రా వ్యవ స్థతో మహిళల్ని ప్రపంచ పటంలో నిలిపిందని చెప్పారు. అదే స్ఫూర్తితో నేడు విజన్ 2047 రూపొం దించారని అన్నారు.సంపద సృష్టించి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా కలిగిన నాయకుడు చంద్ర బాబు మాత్రమేనని చెప్పారు. వైసీపీ నాయకులు మాయ మాటలతో నవమోసాలకు గురైన ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ కలిగిస్తామని అన్నారు. అమ్మఒడికి రూ. 13 వేలు ఇచ్చి, నాన్నబుడ్డీలో రూ. 70 వేలు కొట్టేశారని విమర్శించారు. డ్రైవర్‌కు రూ. 10 వేలు ఇచ్చి డీజిల్, పెట్రోల్, పోలీస్, ఆర్టీఓ జరిమా నాలు పెంచి, మద్యం రేట్లు, కరెంటు ఛార్జీలు పెంచి ఏడాదికి రూ.లక్ష కొట్టేస్తున్నారని మండిపడ్డారు.

నేటి నుంచి ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో వెలసిన ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో శుక్రవారం నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో ప్రారంభం కానున్నాయి. 11రోజుల పాటు జరుగనున్న ఈ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ ఏర్పాట్లను గురువారం శ్రీకాళహస్తి ఆర్డీవో కేఎస్ రామారావు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే అర్జున తపస్సు, అగ్నిగుండం ఉత్సవాల రోజున భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసే అవకాశం ఉన్నందున ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

చట్టాల పట్ల ప్రజలకు మరింత అవగాహన పెంపొందించాలి

- జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి, జడ్జి కరుణ కుమార్

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు : చట్టాల పట్ల ప్రజలకు మరింత అవగాహన అవసరమని జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి, జడ్జి కరుణ కుమార్ అన్నారు. గంగాధరనెల్లూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన అవగాహన సదస్సులో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు విధులతో పాటు చట్టాల పట్ల అవగాహన ఉంటే నిజజీవితంలో ఎదురయ్యే అనేక పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవచ్చన్నారు. సమాజంలో బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. న్యాయం కోసం కోర్టుకు వెళ్లే వారికి న్యాయవాదులు సైతం ఏర్పాటు చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయవాదని ఏర్పాటు చేస్తుందని అన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయని వీటిని ఎదుర్కోవడానికి ఈ చట్టాల పట్ల అవగాహన ఉంటే సత్వరమే వాటికి పరిష్కారం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీ హరిబాబు ,ఎంపీడీవో శ్రీదేవి, సర్పంచ్ సుబ్రహ్మణ్యం యాదవ్, డిప్యూటీ తాసిల్దార్ తులసీరామ్, పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మహిళా సంఘాల నేతలు పాల్గొన్నారు.

స్కూటర్‌ను ఢీ కొన్న కారు, స్కూటరిస్టు మృతి

విశాలాంధ్ర - చంద్రగిరి: తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ముంగిలిపట్టు సమీపంలో గురువారం ఉదయం స్కూటర్ ను కారు ఢీకొనటంతో తీవ్ర రక్త గాయాలై స్కూటరిస్టు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పనబాకం పంచాయతీ తూర్పుపల్లి గ్రామానికి చెందిన టి. లోకేష్ (35)మస్కట్లో ఓ టైల్స్ ఫ్యాక్టరీలో పని చేస్తూ మూడు నెలల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. గురువారం ఉదయం సొంత పనుల నిమిత్తం స్వగ్రామం తూర్పుపల్లి నుండి ద్విచక్ర వాహనంలో చంద్రగిరికి బయలుదేరాడు. మార్గ మధ్యమం ముంగిలిపట్టు సమీపంలో తిరుపతి వైపు నుండి చిత్తూరు వైపు వెళుతున్న కారు అతివేగంగా లోకేష్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. దీంతో లోకేష్ కు తీవ్ర రక్త గాయాలై అక్కడే మృతి చెందాడు. చంద్రగిరి ఎస్సై హిమబిందు తమ సిబ్బందితో సంఘటనా స్థలం చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వి వైద్య కళాశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

విశాలాంధ్ర - బంగారుపాళ్యం : రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎం.బి.కుమార్ రాజాను గురువారం బంగారుపాళ్యం మండల వన్నెకుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్‌చైర్మన్‌ఎంబికుమార్ రాజా మాట్లాడుతూ 56 కులాలకు కార్పొరేషన్లు నియమించి బీసీలకు గుర్తింపు తెచ్చారని కావున బి.సెలందరూ ఒక్కటిగా ఉండి 2024లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరల గెలిపించాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో మండల క్షత్రియ సంఘం సభ్యులు సురేష్,బిస్లరీ కుమార్, ఉపేంద్ర,కృష్ణయ్య, సుబ్రహ్మణ్యం,యోగరాజ్ తదితరులు పాల్గొన్నారు

బాల కార్మికుల్ని ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

- పారా లీగల్ వాలంటరీలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించడం నేరమని, కావున బాల కార్మికుల్ని ప్రోత్సహించకూడదు అని పారా లీగల్ వాలంటరీలు పిలుపునిచ్చారు. బాల కార్మిక నిర్మూలన మాసోత్సవాల్లో భాగంగా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ, శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని తెట్టు పరిసర అంగళలో బాల కార్మికుల నిర్మూలన పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటరీలు మాట్లాడుతూ బాల కార్మికుల్ని ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, దీనికి సంబంధించిన ప్రతి ఒక్కరికి శిక్ష పడుతుందని తెలిపారు. అలాగే బాల కార్మిక చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. 1986 బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం 14 వయసు లోపు పిల్లలను పనిలో పెట్టుకోకూడదు అనేసి చట్టం చెబుతున్నదని, అలాగే చిన్న పిల్లలు తప్పక బడికి పంపించాలని, పనులకు పెట్టుకున్న వాళ్ల యాజమాన్లకు కఠిన శిక్ష ఉంటుందని తెలిపారు. నీకు ఏదైనా సమస్య ఉంటే గౌరవ జడ్జికి అర్జీ రూపంలో తెలిపినచో తక్షణమేపరిష్కరించుటకు ప్రయత్నిస్తారని, అలాగే న్యాయపరమైన సలహాలు సూచనలు కొరకు 15100 సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటరీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు ఒకరి పరిస్థితి విషమం

- ఏడుగురికి గాయాలు

విశాలాంధ్ర - పాకాల : మామిడికాయల లోడుతో ఆగిఉన్న ట్రాక్టర్‌ను కారు ఢీకొన్న సంఘటనలో ఏడుగురికి గాయాలవ్వగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం సాయంత్రం పాకాల మండలంలోని నేంద్రగుంట వద్ద పూతలపట్టు, నాయుడుపేట జాతీయ రహదారిపై మామిడికాయలోడుతో ఆగిఉన్న ట్రాక్టర్‌ను కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న కిరణ్ తీవ్రంగా గాయపడ్డాడు ఇతడి పరిస్థితి విషమంగా ఉంది. ట్రాక్టర్ డ్రైవర్ ఈశ్వర్‌బాబు , కూలీలు దేవయ్య, ఆర్. మంజుల,బి. మంజులలతో పాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పాకాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108లో తిరుపతి రూయా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పాకాల సీఐ ఓబులేసు

రాజకీయ అక్కసుతోనే అసత్య ఆరోపణలు

- పేరూరు మునిరెడ్డి

విశాలాంధ్ర- రేణిగుంట: రాజకీయంగా లబ్ధి పొందాలని, ఎమ్మెల్యే సీటు దక్కకుండా పోతుందని మతిభ్రమించి బొజ్జలసుధీర్‌రెడ్డి నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని పేరూరు మునిరెడ్డి తెలిపారు. పేరూరు మునిరెడ్డి మాట్లాడుతూ338, 345, 335, 385 వెయ్యి కోట్లు స్కాం జరిగిందని నాపై అసత్యాలు ఆరోపించారు. వెబ్ ల్యాండ్, ఆన్లైన్ అడంగల్ లో ఇంతకు ముందు ఉన్న తహసీల్దార్‌లు ఎవ్వరు మార్పు చేయలేదు. 385 . హైకోర్టు వారే జిల్లా కలెక్టర్ వారికి ఉత్తర్వులు జారీ చేశారు మాపైన అడంగల్‌లో పేర్లు మార్చ మని తెలియజేశారు. మామిడి తోటలు ఉన్నాయి. అవి మా పిత్రా జితం ఆస్తి.1980 - 81 లో 338 అనే స. నెం. సీతారాం సింగ్ అనే వ్యక్తి కి మా ఊరి గ్రామస్థులు అమ్మారు. వాటిని కొనుగోలు చేసుకుని, సెటిల్ మెంట్ పట్టాలు ఉన్నాయి. అప్పట్లోనే ఆయన తిరుపతి హౌసింగ్ తిరుపతి వారికి ఇంటి స్థలాలు విక్రయించారు. 2020 నుండి సుధీర్ రెడ్డి ఆయన బంధువు లాయర్ ను పెట్టుకుని ఈ సర్వే నెంబర్లపై పట్టాలు ఉన్నాయని కోర్టుకు వెళ్లాడని, అదే సర్వే నెంబరు ప్రభుత్వ భుమి అని దొంగ పేపర్లు సృష్టించి మీడియా ముందు చూపిస్తున్నాడని తెలిపారు. 1986 సెటిల్ మెంట్ అధికారి మాకు సెటిల్ మెంట్ పట్టా ఇచ్చాడు. అదే అధికారి 28 -11 - 86 లో నారా చంద్రబాబు నాయుడుకు కూడా ఏర్పేడు మండలం మేర్లపాకలో పట్టాలు ఇవ్వడం జరిగింది. చెలి కానీ అన్నారావు, పార్థవ రావు కుమారుడు. వీరు ఆరో జుల్లో ఇంప్లీమెంట్ చేసుకున్నారు. మా తండ్రి హాయాము నుండి ఇప్పటి వరకు మేము కోర్టులో కేసును నడుపుతు న్నామని తెలిపారు. చెంగారెడ్డి పల్లిలో ఏదైతే చెప్పారో అది ట్రాక్ సంబంధించిందని, మరియు వేరొక సర్వే నెంబర్ అయితే మిలిటరీ వారికి సంబంధించి ఇచ్చిన భూమి, వారు కూడా కోర్టు కేసుల్లో తిరుగుతున్నారు, కనుక కోర్టు లో ఉన్న దాని గురించి మాట్లాడటం సమంజసం కాదన్నారు. నా పైన రూ. 1000 కోట్లు స్కాం అని అవాస్తవ ఆరోపణలు చేసిన సుధీర్ రెడ్డి పై పరువు నష్ట దావా వేయబోతున్నా న ని తెలిపారు.మీ నాన్న మంత్రి గా ఉన్నప్పుడు మండలంలోని భూములు కబ్జా చేయ డమే కాక ఎర్ర చందనం ఇసుక అక్రమ రవాణా చేసి వేల కోట్లు సంపాదించి దుబాయిలో చెన్నై హైదరాబాద్ లలో పెట్టుబడులు పెట్టి వ్యాపారం చేస్తున్నావని అన్నారు వీటన్నిటిపై నిజ నిజాలు వెలికి తీసి నిగ్గు తేలుస్తామని హెచ్చరించారు. మీరు ఇప్పుడున్న ఆంధ్రజ్యోతి పత్రిక పరిశ్రమ స్థలం వికలాంగులకు కేటాయించిన స్థలమని వారిని భయపెట్టి బెదిరించి బలవంతంగా భూమి లాక్కొని మీ తొత్తు అయిన ఆంధ్రజ్యోతికి కట్టబెట్టారన్నారు.ఐఐటి ఐఐఎస్సార్‌ల కోసమై కేంద్ర ప్రభుత్వం 11 ఎకరాలు సేకరించాలని అన్నప్పుడు నువ్వు రెవెన్యూ రికార్డులను ఏ విధంగా మాయ చేసావో అమ్మాయి చట్టంలో నువ్వు ఎంత ఘనుడవో అందరికీ తెలుసు గంగ సుబ్బరామిరెడ్డి ఫ్రీడమ్ ఫైటర్ పేరుతో నువ్వు చేసిన అక్రమాలను బయటకు తీస్తా అన్నారు. లక్ష్మీ నరసయ్య, భాస్కర్ నాయుడు లను అడ్డం పెట్టుకొని ఎన్ని కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించావు రికార్డులు బయటికి ఇస్తామన్నారు చిందేపల్లి పరిసర ప్రాంతాలలో సుమారు 70 - 80 ఎకరాలు ఏ విధంగా అక్రమ రికార్డులు సృష్టించి కోట్ల రూపాయలు సంపాదించావు నిజాలు బట్టబయలు చేస్తామన్నారు. ఎస్‌సివి నాయుడుకు ఎమ్మెల్యే సీటు ఇస్తే నియోజకవర్గంలో చాలామంది సంతోషిస్తారని, నీకు రాజకీయం, చట్టం ఏమీ తెలియదని నీలాం టోడు ప్రజాస్వామ్యానికి చీడపురుగు వంటి వాడని , నీకు తెలిసిం దల్లా అధికారం పెట్టుకొని అధికారం ముసుగులో అడ్డగోలుగా అక్రమంగా సంపాదించడం తప్ప వేరే ఏమీ తెలియదన్నారు. నీబారినపడి మోసపోయిన హౌసింగ్ సొసైటీ వారైతే ఏమి ఉద్యో గాలు ఇస్తా నని మోసం చేసిన వారు అయితే ఏమి నీ బాధితులు ఎవ్వరు వచ్చిన వారి కేసును నేనే ఫ్రీ గా వాదిస్తానని తెలిపారు.సుధీర్ సమయం, తేదీ , ఎప్పుడు, ఎక్కడ అని చెబితే అక్కడ నుండి పోయి సిట్టింగ్ జడ్జి వద్దకు పోయి మనపై విచారణ చేయమని కోరుదాం నేను సిద్ధం, నువ్వు సిద్ధమా అని అన్నారు.

మామిడికాయలను చోరీ చేస్తున్న గుర్తుతెలియని దుండగులు

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: మండల పరిధిలోని 170 గొల్లపల్లె గుంటూరు గ్రామాల పరిధిలోని మామిడి తోపులలో గుర్తుతెలియని దుండగులు బుధవారం రాత్రి మామిడికాయలను చోరీ చేసుకో వెళ్ళినట్లు బాధిత రైతులు తెలిపారు .రైతు లోకేష్ కు చెందిన మామిడి తోపు నందు సుమారు 4 టన్నులు తోతాపురి మామిడి గుంతూరుకు చెందిన హరి నాయుడు, పూర్ణ తోపుల నుండి 5 టన్నులకు పైబడి మామిడి కాయలను కోసుకెళ్లినట్లు గుర్తించిన రైతులు గురువారం స్థానిక పోలీ సులకు ఫిర్యాదు చేశారు. కాగా ఇప్పటికే అంతంత మాత్రం ధరలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇలా దొంగలు దోచుకెళ్లడం తీరని నష్టాన్ని మిగిల్చింది.

విశాలాంధ్ర

చిత్తూరు జిల్లా

రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి: సిపిఐ, సిపిఎం

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై పెంచిన కరెంట్ చార్జీలకు ,స్మార్ట్ మీటర్లకు, ట్రూఆఫ్‌చార్జీలకు వ్యతిరేకంగా 24.వ తేదీన శని వారం ఉదయం 10.30 గంటలకు చిత్తూరు రాఘవ టాకీస్ వెనుకనున్న రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (యస్.టి.యు)కార్యాలయంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ,కార్మిక సం ఘాల ఆధ్వర్యంలో"రౌండ్‌టేబుల్‌సమావేశం"సిపిఐ,సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సిపిఐ,సిపిఎంనేతలునాగరాజు.గంగరాజులుఒక ప్రకటనలుతెలిపారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రాజకీయ పార్టీలు పలు సంఘాల నేతలు స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులను ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు.ఆహ్వానాన్ని మన్నించి రాష్ట్ర ప్రభుత్వం అవిలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తమ అమూల్యమైన సలహాలు సూచనలు చేసి సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యా చరణరూ పొందించుకోవడానికి అందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నిబంధనల మేరకే కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరుచేయాలి

విశాలాంధ్ర పులిచెర్ల-కల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబం ధనల మేరకే బీసీలకు కుల ధ్రువీ కరణ పత్రాలు మం జూరు చేయాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రబ్బానీ భాష అన్నారు. పులిచెర్ల మండలం దిగువ పోగల వారిపల్లి సచివాలయంలో గురువారం బీసీలకు ధ్రువీకరణ పత్రాల మంజూరు పై సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో ఆయన మాట్లాడుతూ బీసీలలో అర్హత గల అన్ని కులాల వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని పత్రాల మంజూరులో నిబంధనలో అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసే సమయంలో క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని అన్నారు అనంతరం కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు పై సమగ్రంగా వివరించారు. పెరిక బలిజలకు బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీటీసీ పోకల చంద్ర సర్పంచ్ ఉమాదేవి గంగయ్య, సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు ,ఆర్ఐ దొరస్వామి, ఎంపిటీసీ పోకల చంద్ర ,సర్పంచ్ పోకల ఉమాదేవి, గంగ య్యా, వీఆర్వో శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు అతివేగంగా పరిమితి మించి ప్రయాణికులతో ప్రయాణించరాదు (ఫోటో 32)

కల్లూరు ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: ఆటో డ్రైవర్లు అతివేగంగా పరిమితి మించి ప్రయాణికులతో ప్రయాణించరాదని కల్లూరు ఎస్సైరవిప్రకాశ్‌రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరులో గురువారం ఆటో ట్రాక్టర్ డ్రైవర్లకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటో ట్రాక్టర్ డ్రైవర్లు రహదారి నిబంధనలను పాటించి గమ్యం చేరుకోవాలని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు కుటుంబ క్షేమాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు మామిడికాయలు లోడుతో వెళ్తున్నప్పుడు ట్రాక్టర్ పై కూలీలు కూర్చోకుండా చూడాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం కల్లూరు స్టేషన్ పరిధిలోని రహదారి మలుపుల వద్ద రహదారి నిబంధనల సూచికల బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రషీద్, మురళీధర్, విశ్వనాథ్, నాగరాజు, కానిస్టేబుళ్లు సైదు, మురళి,శ్రీను, గంగరాజు, సురేష్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

థాంక్యూ కుప్పం సిఐ, ఎస్సైసార్

విశాలాంధ్ర - కుప్పం : పలమ నేరు నియోజకవర్గం వి.కోట మండలంకు చెందిన ఓ యువకుడు తన సొంత కుటుంబ, మిత్రుల కలహాలతో ఆత్మ హత్య చేసుకోవలనుకొని అనుకున్నారు. కుటుంబ సమస్యలతో మన స్పర్ధలుతో తనని తాన ప్రాణాలు తీసుకోవాలని అను కొని నిర్ణయిం చుకొన్నారు. ఈ పంచాయితీ కాస్త పోలీసు స్టేషన్‌కి చేరింది. డయల్ 100కి కుటు ంబీ కులు సంప్రదించడం జరిగింది. తీవ్ర మనస్థాపా నికి లోనయిన ఆ వ్యక్తి అనంతరం ఒక్కసారిగా వున్న ట్టుండి కనిపించ కుండా పోయా డు. దీంతో విషయం తెలుసుకున్న కుప్పం పిఎస్ అర్బన్ సీఐ శ్రీదర్, ఎస్ ఐశివకుమార్‌కి ఆదేశాలు అనుసరించారు. వెంటనే సిబ్బందితో అతని కోసం గాలించి అతని ఆచూకీ కనిపెట్టారు. అతను తీవ్రమనస్థాపానికి గురై ఆత్మహత్యా యత్నానికి పాల్పడే అవకాశం వుందని కుప్పం పిఎస్ అర్బన్ సీఐ శ్రీదర్ పసిగట్టి ట్రెయిన్ పట్టాలపై ప్రాణాలు తీలుకోవలి అను కొన్న ఓవ్యక్తి ప్రాణాలు కాపాడారు. కుప్పం అర్బన్ స్టేషన్‌కి సమీపంలోని రైలు పట్టాల వద్దకు వెళ్లి రైలు క్రిందపడి ఆత్మహత్యయత్నానికి ఆవ్యక్తి పాల్పడుతుండగా అతన్ని ఆఖరినిమిషాల్లో అతన్ని ప్రాణాలతో కాపా డారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని కో లమాసనపల్లె గ్రామంలోని ఎగువ వీధిలో నివాసం ఉంటున్న మహిళలు గురువారం పలమనేరు -కుప్పం జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో బైఠాయించి నిరసన తెలియజేశారు. గత 20 రోజులుగా త్రాగునీటి సమస్య ఉందని అధికారులకు తెలిపిన పట్టించుకునే నాథుడే కరువయ్యారని మహిళలు వాపోయారు. తాము వ్యవసాయ బోర్ల వద్ద నుండి బావుల వద్ద నుండి నీరు తీసుకు వస్తున్నామనితెలిపారు.తాము ఇంకా ఎన్ని రోజులు ఈ కష్టాలు పడాలని వారు తెలిపారు. అధికారులు ఇలానే వ్యవహరిస్తే తాము రోడ్లన్నీ దిగ్బంధిస్తామని హెచ్చరించారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

స్వలాభం కోసం ప్రాకులాడుతున్న ప్రాంతీయ పార్టీలు : ఏపీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆరోపించారు. గురువారం చిత్తూరులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో దళిత మైనార్టీ వర్గాలపై దాడులు హత్యా ఖండాలు పెరిగిపోయాయని చెప్పారు. రేపల్లెలో 14 సంవత్సరాల బాలుని సజీవ దహనం చేసిన సంఘటన దారుణమని, ఈ ఘటనలో పోలీసులు నామమాత్రపు చర్యలు తీసుకోవడం శోచనీయమన్నారు. ఈ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో ల్యాండ్, సాండ్ ,లిక్కర్ మాఫియాలు చెలరేగిపోతున్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి స్తంభిం చిపోయిందని, ఇరిగేషన్ ప్రాజెక్టులకు దిక్కు లేకుండా పోయిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులకు అనేక మంచి కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఈ పథకాలన్నీ నేడు కనుమరుగయ్యి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా స్తంభించినట్లు ఆరోపించారు. చితూ రు జిల్లా పాడి పరిశ్రమ మామిడి పంటకు పెట్టింది పేరని. అయితే నేడు చిత్తూరులోని విజయా డెయిరిని అమూల్ సంస్థకు అప్పచెబుడాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సందర్భంగా గతంలో జగన్మోహన్ రెడ్డి చిత్తూరులోని విజయ డే యిరీ తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అమూల్ సంస్థకు అప్పజెప్పడం శోచనీయమన్నారు. బిజెపి కులాల మధ్య చిచ్చు రేపుతో రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనాలు అందించలేదన్నారు నోట కన్నా తక్కువ ఓట్లు ఉన్న బిజెపి రాష్ట్రంలో 20 ఎంపీ స్థానాల్లో గెలుస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేయడం దారుణ మన్నారు. రాష్ట్రంలో టిడిపి ,వైసిపి ,జనసేన వంటి ప్రాంతీయ పార్టీలు తమ స్వలాభం కోసం ప్రా కులాడుతున్నాయే తప్ప ప్రజా సంక్షేమానికి కాదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిజెపి వైసీపీ పార్టీలు దొంగాటాడుతుండగా, చంద్రబాబు నాయుడు బిజెపి నేతలను కలవడం సిగ్గు చేటన్నారు. బిజెపి దేశాన్ని సర్వ నాశనం చేసిందని, అభివృద్ధి సంక్షేమం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. కర్ణాటక ఎన్నికలు దేశవ్యాప్తంగా మార్పుకు సంకేతమన్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నట్లు వస్తున్న వార్తల విషయాన్ని విలేకరుల ప్రస్తావించగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి విధేయుడు అని ఆయన కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీ లోకి వస్తే ఆహ్వానిస్తామని. ఇది పార్టీ అగ్ర నేతలు నిర్ణయిస్తారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి మేయప్పన్, కేంద్ర మాజీ మంత్రి చింత మోహన్, కాంగ్రెస్ నేతలు గౌతమ్, రాకేష్ రెడ్డి ,శ్రీరాములు రామారావు ,శంకర్, టిక్కీ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో త్వరలో జరిగే సీఎం పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సగిలి షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో పలు శాఖల జిల్లా అధి కారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన త్వరలో జిల్లా లో ఉన్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పై సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. హెలిప్యాడ్, పోలీస్ బందోబస్తు, వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించి సమన్వయంతో పనిచేయాల న్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సీఎం పర్యటనకు కేటాయిస్తున్న అధికారిక బృందాలు తమ విధులను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, .ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్,డి ఆర్‌ఓఎన్.రాజ శేఖర్,జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి,పి ఆర్ ఎస్ఈ చంద్ర శేఖర్ రెడ్డి,ఎస్ ఈ ట్రాన్స్కో కృష్ణా రెడ్డి,డి ఆర్ డి ఎ, మెప్మా,డ్వామా పిడి లుతులసి ,రాధమ్మ, గంగా భవాని ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించటానికి జనసేన కృషి

కాశితోట నుండి కార్వేటినగరం సముదాయం వరకు నిరసన ర్యాలీ

విశాలాంధ్ర కార్వేటినగరం : కార్వేటినగరం కాశి తోట నుండి సముదాయం వరకు నిరసన ర్యాలీ జీడి నెల్లూరు జనసేన ఇంచార్జ్ పొన్న యుగంధర్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం వర్తింప చేయాలని పొర్లు దండాలు పెట్టారు. కాశీ తోట వీధిలో నివాసముంటున్న నిరుపేద జనసేన మహిళా సెల్వం కోసం మూడుసార్లు ఇంటి నిర్మాణం, మంజూరు పత్రం కొరకు వినతిపత్రం సమర్పించిన స్పందన రాలేదన్నారు. మండల అభివృద్ధి అధికారికి, గృహ నిర్మాణ శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం సాయంత్రంలోపు గ్రౌండ్ చేయడానికి అన్ని అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ శుక్రవారం సాయంత్రం లోపు కొలతలు ఇవ్వకపోతే శనివారం ఉదయం నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని డాక్టర్ యుంగాధర్ పొన్న తెలిపారు. స్వామి సమర్థత తెలుస్తుందన్నారు. పేదలకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించే పోరాటం చేయడానికి జనసేన పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్,బూత్ కన్వీనర్ అన్నమలై, దేవేంద్ర, సోమశేఖర్, హరీష్, రూపేష్ ,మహేంద్ర,జనసైనికులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటి నగరంలోని భవిత కేంద్రాన్ని మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను ఎంఈఓ విజయ్ కుమార్లు గురు వారం తనిఖీ చేశారు. మాట్లాడి వారి యొక్క శారీరక మరియు పరిస్థితులను సహిత విద్యా ఉపాధ్యా యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్రం యొక్క రికార్డులను తనిఖీ చేసి అక్కడ ఉపాధ్యా యులతో మాట్లాడి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింధుజ, పిల్లలు ఉన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పిల్లలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నిపుణులుగా కరణం గిరిబాబు, రఘురామకృష్ణ, నరేష్,సర్దార్ వ్యవహరించారు.

అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణంలోని కాకాతోపునందు ఎపీపి ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ మునఫ్‌అధ్వర్యంలో గురువారం ఉదయం అడ్మిషన్స్ డ్రైవ్ కార్యక్రమంలో అడ్మిషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ స్కూల్స్‌లలో అమలవుతున్న అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద,వివిధ పథకాల గురించి తలిదండ్రులకు తెలియజేయడం జరిగిందన్నారు.

నవోదయకు విద్యార్థిని ఎం.ఆర్ రెడ్డి జాహ్నవి ఎంపిక

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం 106 రామిరెడ్డిగారిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ఎమ్. ఆర్ రెడ్డి జాహ్నవి నవోదయ పాఠశాలలో 6వ తరగతి లో ప్రవేశానికి ఎంపికైనట్లు హెచ్‌ఎం రెడ్డెప్ప రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన రవి, భారతి దంపతుల కుమార్తె అయిన రెడ్డి జాహ్నవి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ నవోదయ కు ఎంపిక కావడం పట్ల ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్యలు విద్యార్థినినీ అభినందించారు.

ఉన్నతి రుణాలు సద్వినియోగం కావాలి

- చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో ఉన్నతి రుణాలు సద్వినియోగం కావాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి పేర్కొన్నారు. ఉన్నతి రుణాలపై జిల్లా వ్యాప్తంగా ఒక్క మండలానికి ఒక ఏపీఎం ఇద్దరు సీసీలకు రెండు రోజులు పాటు చిత్తూరు డి ఆర్ డి ఏ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి చిత్తూరు డి ఆర్ డి ఏ పి డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు ఉన్నతి పథకం ద్వారా వడ్డీలేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని. ఈ రుణాలతో ఎస్సీ ఎస్టీల జీవనస్థితి గతులు మార్చే విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది కృషి చేయాలి అన్నారు. ఇందుకోసం సర్ఫ్ కొన్ని మార్గదర్శక సూత్రాలను జారీ చేసిందన్నారు. దీనికి అనుగుణంగా రుణాలను మంజూరు చేయాలన్నారు. రుణాల మంజూరు తోనే సరే పెట్టుకోకుండా ఎస్సీ ఎస్టీలు ఈ రుణాల ద్వారా ఆర్థిక పురోభివృద్ధి సాధించే విధంగా ప్రణాళిక ఉండాలన్నారు . ఇచ్చిన ప్రతి ఒక్క రుణము సద్వినియోగం అయ్యే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నతి రుణాలతో ఎస్సీ ఎస్టీలు చిన్న చిన్న వ్యాపారాలు ద్వారా ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రణాళికలు ఉండాలన్నారు. అలాగే రికవరీ శాతాన్ని కూడా పెంచాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉన్నతి ద్వారా తీసుకున్న రుణాలు సక్రంగా రికవరీ తోపాటు లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. అప్పుడే ఈ పథకానికి సార్థకత చేకూరుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఉన్నతి పథకానికి 15 కోట్లు కేటాయించినట్లు చెప్పారు ఈ సందర్భంగా ఉన్నతి పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక రుణాల ప్రతిపాదనలు, రుణాల పంపిణీ రికవరీలు, బీమా పథకాలు తదితరు అంశాలపై ఏపీఎంలు సీసీలకు శిక్షణ ఇచ్చారు. ఇక్కడ శిక్షణ పొందిన ఏపీఎంలు సీసీలు తదుపరి మండలాల్లోని సంఘమిత్రులకు ఉన్నతి రుణాలపై శిక్షణ ఇవ్వనున్నారు .ఈ కార్యక్రమంలో ఉన్నతి ఏపీఎం అరుణ వివిధ మండలాలకు చెందిన ఏపీఎంలు సీసీలు లకు పాల్గొన్నారు.

పేదలపై భారంపడే విద్యుత్ చార్జీలు తగ్గించాలి

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో 22వ తేదీన గురువారం ఉదయం 11 గంటలకు జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షుడిగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ వ్యవహరించారు. సిపిఎం డిమాండ్ విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా, ఓబులురాజు లు పిలుపునిచ్చారు. పలమనేరులో విద్యుత్ బిల్లులతో కరెంట్ షాక్ కరపత్రాలు వినియోగదారులతో కలిసి విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా సర్దుబాటు చార్జీల భారం విద్యుత్తు పై రాష్ట్ర ప్రభుత్వ మోపడం దారుణం అన్నారు. అప్పుల కోసం వైసీపీ ప్రభుత్వం కేంద్ర విద్యుత్ సంస్కరణలకు దాసోహం అవడం శోషనియమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపై మాట్లాడుతున్న బిజెపి నేతలు స్మార్ట్ మీటర్ల పై ఆధాని కంపెనీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని ఎందుకు డిమాండ్ చేయరు అని ప్రశ్నించారు.ప్రపంచంలో సోలార్ విద్యుత్ రేట్లు యూనిట్ కి రూపాయి 50 పైసలు పడిపోయిందని కానీ ఆంధ్రప్రదేశ్లో విద్యుత్ చార్జీలు పెంచడం తగదన్నారు. విద్యుత్ బారాలపై సిపిఎం ఇంటింటికీ తిరిగి ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అని విమర్శించిన సీఎం జగన్మోహన్ రెడ్డి బాదుడులో అందరిని మించిపోయారని విమర్శించారు. విద్యుత్ సంస్కరణలతో కార్పొరేట్ కంపెనీలు బాగుపడ్డాయని విద్యుత్తు రంగం నాశనం అయిందని ఫలితంగా ప్రజలపై తీవ్రమైన బారాలు పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీలు తగ్గేంతవరకు మరో విద్యుత్ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, యశస్విని, సుబ్రహ్మణ్యం, మదన్,లక్ష్మయ్య,నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు.

రాగి పంట సాగు విస్తరణ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పలమనేరు : రైతాంగం రాగి పంట సాగుపై శ్రద్ధ పెట్టాలని వ్యవసాయ ఉప సంచాలకులు (భూసంకరక్షణ) హబీబ్ భాషా స్థానిక వెలుగు కార్యాలయంలో పలమనేరు డివిజన్ స్థాయి రైతు భరోసా కేంద్ర సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు. ఆర్‌బికే సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలలో రైతులతో రాగి పంటను సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాగి పంటకు గిట్టుబాటు ధర కిలో రూ.38 రూపాయలు నిర్ణయించడం జరిగిందని రైతు పండించిన రాగి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. రాగి సాగు ఖర్చులు తక్కువ దిగుబడి ఆదాయంచాలా ఎక్కువన్నారు. రైతులు చిరుధాన్యా లసాగుపై శ్రద్ధ పెట్టాలని కోరారు.7 సంవత్సరాల కంటే తక్కువ ఉన్న మామిడి తోటలో అంతర పంటగా రాగి సాగు చేసుకోవచ్చు అన్నారు. రాగి సాగుకు ప్రోత్సాహం అందించి సాగు విస్తీర్ణం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సహాయ వ్యవసాయ సంచాలకులు అన్నపూర్ణ దేవి,మండల వ్యవసాయ అధికారులు, సంధ్య,ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు గుర్తించండి పరిష్కారం చేద్దాం

----- ఎంపీపీ భాస్కర్ రెడ్డి -----

విశాలాంధ్ర - పుంగనూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురు వారం రోజున ఎంపీపీ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులు వారు శాఖలో జరుగుతున్న పురోగతిపై వివరించాలని కోరడం జరిగింది. ఆ ఆ శాఖ అధికారులు వారు శాఖలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను సర్పంచులు ఎంపీటీసీలు గుర్తించాలని కోరడం జరిగింది సమస్యలు తెలుసుకున్నప్పుడు సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమస్యలు లేని గ్రామాలుగా తయారు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు పంచాయతీల అభివృద్ధికి ఎటువంటి నిధుల కొరత లేదన్నారు గ్రామాల్లో సమస్యలు పరిష్కారం చేసినప్పుడే ప్రజలు కూడా ప్రభుత్వానికి వైఎస్సార్ పార్టీకి అండగా ఉంటారన్నారు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడంలో ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పికేయం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మంత్రి సహాయకులు చంద్రహాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి ఎంపీపీ కొమ్మరి ఈశ్వరమ్మ ఎంపీడీవో నారాయణ తాసిల్దార్ సీతారామ ఇతర శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్.సి.సి కార్యక్రమాలకు టీటీడీ సహాయం

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల ఎన్.సి.సి కార్యక్రమాలకు టీటీడీ సొంత నిధులతో సహాయం చేయాలని నిర్ణయించింది. డీఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డి చొరవతో జెఈవో సదా భార్గవి ప్రతిపాదన మేరకు ఈవో ఎవి.ధర్మారెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.ఈ నిర్ణయం వల్ల పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ సందర్భంగా డిఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్.సి.సి ఆఫీసర్లు ఉదయ్, రవి, రమేష్, సీనియర్ క్యాడెట్లు గురువారం జేఈవో సదా భార్గవిని తిరుపతిలోని పరిపాలన భవనంలో కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.

మామిడి గుజ్జు పరిశ్రమల సిండికేట్

ఆందోళన వ్యక్తం చేసిన మామిడి రైతుల యూనియన్ నేతలు

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : మామిడి గుజ్జు పరిశ్రమలు యాజమాన్యాలు సిండికేట్ కావడంతో మామిడి రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని జిల్లా రైతు యూనియన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మామిడి గుజ్జుపరిశ్రమలు యాజమాన్యం సిండికేటుగా మారి ధరలు పతనం చేస్తున్నారని, ఇదివరకే కలెక్టర్ గుజ్జు పరిశ్రమ ల యాజమాన్యం, రైతులతో కలిసి ఇదివరకే రెండు మూడు పర్యాయాలుగా పిలిపించి మామిడి ధరలు కనీసం మద్దతుగా 19 రూపాయలుగా ప్రకటించారన్నారు. జిల్లాలోని గుజ్జు పరిశ్రమల యాజమాన్యం కుమ్మక్కై మామిడి ధర 10 నుంచి 12 నుంచి రూపాయలకు దిగజార్చారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ అకాల వర్షాలు కారణంగా మామిడికాయలు చాలా వరకు ఈదురు గాళ్ళకి రాలి నష్టపోయారని, చెట్లలోని మిగిలిన కాయలకు కనీసం మద్దతు ధరగా 25 రూపాయలు కల్పించాలని రైతులు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంగా మామిడి గుజ్జు పరిశ్రమల యాజమానాలతో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ధర విషయంగా రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణారెడ్డి, మాజీ మండల వైసీపీ కన్వీనర్ సురేందర్ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ హరిబాబు, సర్పంచులు రవీంద్రారెడ్డి హరి ప్రసాద్ రెడ్డి సుభాషిని శేఖర్, మాజీ సర్పంచ్ లు నాయనరెడ్డి, నరసింహారెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

మసీదుల్లో వైసీపీ కరపత్రాలు పంచడం సిగ్గుచేటు

మైనార్టీల మేనిఫెస్టో అమలు ఎక్కడ జగనన్న: టిడిపి మైనార్టీ నాయకులు భాష

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష తన నివాసం నందు గురువారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ఓటమి భయంతోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మసీదులలో జగనన్న నువ్వే మా నమ్మకం కరపత్రాలు ఇమాములకు మోజాలకు పంచడం జరుగుతున్నది అన్నారు మరి ముఖ్యంగా పుంగనూరు పట్ట ణంలోని అన్ని మసీదులలో వైసిపి నాయకులు శ్రేణులు జగనన్న నువ్వే మా నమ్మకం పేరుతో రాబోయే 2024 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలవడం కోసం ప్రలోభాలు పెట్టడం జరుగుతు న్నది అన్నారు వైసిపి నాయకుల పిచ్చి పరాకాష్టకు చేరడం వలన దేవాలయాల్లో మసీదులలో చర్చిలలో పాఠశాలల్లో ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు మసీదులకు దేవాలయాలకు చర్చిలకు కులమతాలకు పార్టీలకు అతీతంగా ప్రజలు వెళ్లడం జరుగుతుందని కానీ వైసీపీ తీరు వలన దేవాలయాల్లో మసీదుల్లో కక్షలు కార్పన్యాలు గొడవలు ఏర్పడడానికి అవకాశం ఉంటుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో మైనార్టీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు దుల్హాన్ పథకం కింద ప్రతి మైనార్టీ సోదరి వివాహమునకు లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి ఇంత వరకు ఏ ఒక్క సోదరి వివాహమునకు ఇవ్వలేదన్నారు అదేవిధంగా మసీదుల్లో పనిచేసే ఇమాములకు మోజోలకు ఒక్కొక్కరికి 15 వేలు ఇవ్వడంతో పాటు పక్క ఇల్లు నిర్మించి ఇస్తామని నమ్మబలికి మైనార్టీల ద్వారా ఓట్లు దండుకొని ఏ ఒక్క మైనార్టీ కి న్యాయం చేసిన పాపాన పోలేదన్నారు మైనార్టీల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ను ఏర్పాటు చేస్తానన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పడం జరిగిందన్నారు మైనార్టీలను ఎన్ని ప్రలోభాలు పెట్టిన రాబోయే ఎన్నికల్లో మైనార్టీలు వైసీపీకి ఓటు వేసే ప్రసక్తే లేదన్నారు ఇప్పటినుండే ఎక్కడికక్కడ మైనార్టీ సోదరులు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించరాదని తెలిపారు ఏది ఏమైనా వైసిపి పార్టీ తమ ఓటమిని ముందుగా ఒప్పుకొని ఇలాంటి కార్యక్రమాలు శ్రీకారం చుట్టారు అన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా



ఇన్‌స్టంట్ కాఫీ ప్లాంట్‌తో యువతకు ఉపాధి : కలెక్టర్

ఇన్‌స్టంట్ కాఫీ ప్లాంట్‌కు వర్చువల్ విధానంలో శంఖుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం, తిరుపతి : రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ సింగిల్ డెస్క్ విధానంలో అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున కల్పిస్తూ రాష్ట్రంను అభివృద్ధి పథంలో నడిపిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్నామని పరిశ్రమల స్థాపనకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అన్ని విధాలా అనుకూల పరిస్థితులు ఉన్నాయని తెలుపుతూ, నేడు సిసిఎల్ ఫుడ్ అండ్ బెవరేజేస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కువ్వకొల్లి గ్రామంలోని కాంటినెంటల్ కాఫీ పార్క్‌లోని ఇన్స్టంట్ కాఫీ తయారీ యూనిట్‌కు తాడేపల్లి సి ఎం క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో శిలాఫలకం శంఖుస్థాపన చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్లాంట్ యాజమాన్యానికి మనస్ఫూర్తిగా అభినందలు తెలియజేస్తున్నాననీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.గురువారం ఉదయం సిసిఎల్ (కాంట నెంటల్ కాఫీ లిమిటెడ్) ఫుడ్ అండ్ బెవరేజేస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తిరుపతి జిల్లా వరద య్యపాలెం మండలం కువ్వకొల్లి గ్రామంలోని ఏటా 16000 తయారీ సామర్థ్యం గల కాంటినెంటల్ ఇన్స్టె ంట్ కాఫీ తయారీ యూనిట్ ను సిఎం క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్య మంత్రి శిలా ఫలకం ఆవిష్కరించి శంఖుస్థాపన చేయగా ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ ఎం.గురుమూర్తి మరియు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సిఎం క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. సిసిఎల్ ప్లాంట్ నుండి జిల్లాకలెక్టర్ కే.వెంకటరమణరెడ్డి, కంపెనీ ప్రతినిధులు జీఎం.రామారావు, ప్లాంట్ హెడ్‌సెజ్ సూర్య అచ్యుత రావు, ప్లాంట్ హెడ్ సర్వేశ్వరరావు ఈఓయు, జిల్లా పరిశ్ర మలశాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖఅధికారి దశరథరామిరెడ్డి, ఆర్డీఓ సూళ్లూరుపేట చంద్ర ముని, కువ్వకొల్లి సర్పంచ్ చంద్ర య్య తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడు తూ తిరుపతి జిల్లాలో కాంటినెంటల్ ఇన్స్టాంట్ కాఫీ ఫ్యాక్టరీ రూ.400 కోట్ల పెట్టుబడితో ఏటా 16వేల మెట్రిక్ టన్నుల తయారీ కెపాసిటీతో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారని, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇందులో 400 మందికి ఉద్యోగ కల్పన కానున్నదని, ఈప్లాంట్ యాజమాన్యానికి మనస్ఫూర్తిగా అభినం దలు తెలియ జేస్తున్నానని, ఎప్పుడైనా ఏసమస్య ఉన్న ఒక్క ఫోన్‌కాల్‌తో పారిశ్రామిక వేత్తలకు అందుబాటులో ఉంటా మని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇన్స్టా ంట్ కాఫీ ప్లాంట్ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా యం త్రాంగం నుండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్స హిస్తోం దని, తిరుపతి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలా అనుకూల వాతావరణం, రవాణా ఇతర సౌక ర్యాలు ఉన్నాయని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.

జాతీయ స్థాయి పోటీ పరీక్షల శిక్షణకు అగ్రగామి సంస్థ విశ్వం

విశాలాంధ్ర - తిరుపతి : 2023 నవోదయ విద్యాలయాలకు ఎంపిక అయిన 42 మంది విశ్వం విద్యార్థులు 2023 సైనిక్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకుతో పాటు 54 సీట్లు సాధించి రికార్డు సృష్టిం చిన విశ్వం విద్యార్థులు జాతీయ స్థాయిలో 2023-2024 విద్యా సంవ త్సరానికి 29 ఏప్రిల్ 2023 జరిగిన జవహర్ నవోదయ విద్యా లయ ప్రవేశపరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి,ఈ ఫలితాల్లో కే.హర్షిత్ ,బీ.చందు ప్రజ్వల్,జీ.కార్తీకద్యుతి, బీ.హే మంత్ కుమార్, పీ.జ్ఞానేంద్ర రెడ్డి,ఎం.తీర్థ, టి.పీ.రాజ్ ప్రియన్,జే.శసంక్, ప్రణీత్ తదితరులతో పాటు 42 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ యస్.విశ్వనాథరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగ ఉత్తమ ఫలి తాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యాసంస్థల అధినేత డా.యస్. విశ్వనాథరెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ యస్.విశ్వ చందన్ రెడ్డి,కం స్పాండెంట్ యస్. తులసీ విశ్వనాథ్ లు విద్యార్థులను అభినం దించారు .ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గత 33 సంవ త్సరా లుగా జాతియ స్థాయిలో జరిగే సైనిక్,నవోదయ,మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాదిస్తునట్లు తెలియచేశారు.గత 33 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో సైనిక్ స్కూల్‌కు 940 పైగా సీట్లు మరియు నవోదయ విద్యాలయాలో 1050 పైగా సీట్లు సాధించిన ఏకైక విద్యా సంస్థ విశ్వం అని తెలిపారు, ఇంతటి ఘనవిజయం సాధించ డానికి తోడ్పడిన విద్యార్థుల తలిదండ్రులకు మరియు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అందుబాటులో వసతి గృహాలలో దరఖాస్తులు

వార్డెన్ సింగమాల రామయ్య

విశాలాంధ్ర- బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని వెనుక బడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల అందు బాటులోకి దరఖాస్తులు ఉన్నాయని గురువారం వసతి గృహ అధికారి సింగమా లరామయ్య అన్నారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఈవిద్యాస ంవత్సరానికి సంబంధించిన దరఖా స్తులు విద్యార్థులకు అందుబాటులో ఉంచామన్నారు మండలంలోని 28 పంచాయతీలో ఉన్న బీసీలు వసతి గృహంలో దరఖాస్తులు తీసుకోవచ్చు నన్నారు, వసతి గృహంలో ఇప్పటికే పాత విద్యార్థులు 99మంది ఉన్నారు ఈ ఏడాదికి దరఖాస్తులు నూతనంగా 26 మంది విద్యార్థుల దరఖా స్తులను స్వీకరించామన్నారు విద్యార్థుల సంఖ్య అవసరాన్ని బట్టి పెంచు తామన్నారు, ఈ అవకాశాన్ని మండల వెనుకబడిన తరగతుల విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వినుత కోటను పరామర్శించిన ఎస్సీవి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వినుత కోటా భర్త కోటా చంద్రబాబు అక్ర మంగా అరెస్టు కావడం పట్ల మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు ఎస్సీవీ నాయుడు గురువారం వినుతను కలిసి పరామర్శించారు. శ్రీకాళ హస్తి జనసేన పార్టీ ఇంచార్జ్ వినుత కోటాభర్తకోటా చంద్రబాబుని అన్యా యంగా అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపారు. అరెస్టు చేసి రిమాండ్‌కు పంపి 7వ రోజు కావస్తుండగా చంద్రబాబు అక్రమ కేసులను ఖండిస్తూ కోటా వినుత స్వగృహం నందు వినుతని శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్‌సివి నాయుడు, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ నారాయణ యాదవ్, గోగినేని భాస్కర్ నాయుడు తదితరులు కలిసి పరామర్శించి,తాముంతా మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

మా స్థలాలను ఇప్పించండి

------- అధికారులకు బాధితులు విజ్ఞప్తి -------

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణం పూల తోట గిరిజన కాలనీలో కొంతమంది నక్కల సికారిలు విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ మాకు ఇదివరకే గూడూరు పట్టణం పూలతోటలో ఇల్లు నిర్మించుటకు పట్టాలు మంజూరు చేశారని, అయితే మాపట్టాలు బేఖాతరు చేస్తూ కొంత మంది ఆక్రమణదారులు మా స్థలాలను అన్యాయంగా ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొలత పాలు అధికారులకు విన్నవిం చుకున్నా న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2022వ సంవ త్సరం సెప్టెంబర్ 9వ తేదీన హైకోర్టు కూడా తమకు అనుకూలంగా మా స్థలాలను చూపించాలని కోరారు. అధికారులు ఇప్పటివరకు మాకు ఎటువంటి న్యాయం చేయలేకపోయారని, మేము రోడ్లలోనే నివాసం సాగిస్తున్నామని, మా దౌర్భాగ్యస్థితిని ఇప్పటికైనా గుర్తించి అధికారులు న్యాయంచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నక్కల సప్నా, నక్కల నాగేంద్రమ్మ, నక్కల బాసంతి, నక్కల చక్రపాణి, నక్కల వెంకమ్మ, నక్కల సీత తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణముఖి నదిలో ఇసుక మాఫియాని అరికట్టండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర- రేణిగుంట: మండలం గురువారం ఉదయం నుండి జీ పాలెం స్వర్ణముఖినది చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామ స్తులకు ఉద్రిక్తత ఏర్పడింది. ఈవిషయాన్ని రైతులు సిపిఐ, అంబేద్కర్ సంఘం నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో వారు సంఘ టన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు అండగా నిల బడ్డారు .ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ జి పాలెం స్వర్ణముఖి నది వద్ద ఇసుక రీచ్‌లతో గత సంవత్సర క్రితం ముగ్గురు చిన్నారులు అసువులు బాసిన విషయాన్ని మర్చిపోక ముందే మరల ఇసుక మాఫియా రెచ్చిపోతోంది అన్నారు. రౌడీ యిజం చేస్తూ హిటాచీలు, జెసిబిలు, ట్రాక్టర్లతో స్వర్ణముఖినదీ పరివాహంలో ఇసుకమాఫియా చేయడానికి సంసిద్ధ మయ్యా రన్నారు.దేనినీ చుట్టుపక్కల గ్రామాలు అవాక్కై ప్రశ్నించగా పోలీసు యంత్రాంగం, రెవెన్యూ అధికారులు అత్యుత్సా హంతో ఇసుక మాఫియాకు అండగా నిలవడం జరిగిందని మండిపడ్డారు. ఇక్కడ ఇసుకరీచ్ ఎత్తితే ప్రాణాలైనా పోగొట్టుకుంటాము కానీ ఇసుక ఎత్తేతే ఒప్పుకునేది లేదనిచెప్పారు. జగనన్న ఇల్లు కట్టుకో వాలంటే మూడు నుండి నాలుగు వేల రూపాయలు ఒక ట్రాక్టర్ ఇసుక కొనుగోలుచేస్తూ ఉండగా ఇసుక మాఫియా వ్యాపా రిస్తుల కు మాత్రం ఉచితంగా దందా చేయడానికి ఎవరు ఇచ్చారు పర్మి షన్ అని ఆవేదనవ్యక్తంచేశారు. కనీసం ట్రాక్టర్ యాజ మాన్యం దగ్గరగానీ జెసిబి హిటాచి వారి దగ్గర నుండి ఏమాత్రం పరిమిషన్ అడిగినా పర్మిషన్ రసీదులు చూపించక పోగా గ్రామస్తులపై తిరు గుబాటు చేయడం ఎంతవరకు సమం జసం అని ప్రశ్నిం చారు. ఇంత జరుగుతా ఉన్నా రెవిన్యూ అధికారులు పెద్దన్న పాత్ర పోషి స్తూ వ్యవహరిస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు .ఇప్పటికైనా జిల్లాకలెక్టర్ చొరవ తీసుకొని గ్రామాలు ప్రశాంతంగా ఉండే విధంగా, ఇసుక మాఫియాపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలనిడిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసిరాజు, ఏర్పేడు మండలం సిపిఐ కార్యదర్శి మూర్తి, అంబేద్కర్ సంఘం నాయ కులు కృష్ణయ్య, నరసింహ,రైతులుశంకర్‌వెంకటమునిరెడ్డి,కేశవ,శేఖర్,రాము, రైతులు గ్రామస్తులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

సిఐడి ఛీఫ్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

-డా.యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎంతో మంది ఔత్సాహిక పారిశ్రామి కవేత్తలకు స్ఫూర్తిని నింపుతూ, క్రమశి క్షణ, పారద ర్శకత మరియు జవాబు దారీతనాన్ని ఎక్కడా విస్మరించకుండా వ్యాపార కార్యకలా పాలు నిర్వహిస్తోన్న ఈనాడు గ్రూపుల వారి మార్గదర్శి సంస్థలపై నిరాధార ఆరోపణలతో చేపట్టిన విచారణ వ్యవహారంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సిఐడి ఛీఫ్ సంజయ్ నిన్నటి రోజున మైనర్ బాలికలను కించ పరిచేలా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరిం చుకోవాలని తెలుగు నాడు విద్యార్థి సమా ఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్య దర్శి డా.యం.ఉమేష్‌రావు డిమాండ్ చేశారు.ఎంతో బాధ్యతా యుతమైన హెూదాలో ఉన్న సీనియర్ ఐపియస్ అధికారి అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఐడి ఛీఫ్ సంజయ్ మహిళా లోకాన్ని కించ పరి చే విధంగా వ్యాఖ్యలుచేయడం అత్యంత నీచమైనపనిఅని ఉమేష్ ఆరోపించారు .అత్యాచార వ్యవహా రాలలో పూర్తి బాధ్యత మహిళలదే అనే విధంగా వ్యాఖ్యలు చేసిన సంజయ్‌తీరు సభ్యసమాజం తలదిం చుకు నేలా ఉందని ఉమేష్ ఆరో పించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పేట్రేగి పోతున్న అరాచక శక్తులను నియంత్రించే పనిని పక్కన పెట్టేసిన పోలీసు పెద్దలు...వైసిపి నాయకుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిపోయారని ఉమేష్ ఆరోపించారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలపై అనుచిత వ్యాఖ్యలు చేయడ మే కాకుం డా, మార్గదర్శి ఎండీగా ఉన్న శ్రీమతి శైలజా కిరణ్‌ను ఏక వచ నంతో సంబోధించిన సిఐడి ఛీఫ్ సంజయ్ మహిళా లోకానికి క్షమా పణచెప్పాలని ఉమేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మైనారిటీ నాయకుడు షేక్ ఖాదర్ బాషా,తెలుగు దేశం పార్టీ బిసి విభాగం నాయకులు బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు బాలసుబ్ర హ్మణ్యం ఏమణి, సంజా కుల వంశీకృష్ణ, షేక్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

చుక్కలభూముల రైతులకు పట్టాలు

విశాలాంధ్ర-చిల్లకూరు: జగన్ అన్న భూరక్ష పథకంలో భాబుగంగా శుక్రవా రం చిల్లకూరు రెవిన్యూ కార్యాల యం వద్ద చుక్కల భూము లకు పట్టాలు పం పిణి కార్యక్రమం అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ శ్రీనివాసులు గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రైతులు పాల్గొనే ఈ కార్యక్ర మం జయప్రదం చేయాలని ప్రజలను కోరారు.

జగనన్న సురక్ష

విశాలాంధ్ర- చిల్లకూరు: జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కలిగించేందుకు, యంపిడివో గోపినాథ్ అధ్యక్షతన గురువారం, చిల్ల కూరు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సచి వాలయ కార్యదర్శులు , సంక్షేమ సహాయకులు మరియు మహిళా పోలీసులతో సదస్సు జరిగింది.

24న గంధమహెూత్సవం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో వెలసియున్న హజరత్ సయ్యద్ హాషిం హుస్సేనీ రెహమ తుల్లాహిఅలైవారి గంధమహెూ త్సవం ఈ నెల 24 వ తేదీ శనివారం జరుగు తుందని పలు దర్గా పీఠాధి పతులుచే ప్రత్యేక ప్రార్థనలు జరుగు తాయని అలాగే భక్తుల సౌకర్యార్థం భారీ అన్న దాన కార్యక్రమం నిర్వహి స్తున్నామని దర్గాముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షగౌరవ అధ్యక్షులు రియాజ్ అహ్మద్,లయన్ షేక్ రియాజ్ అహ్మద్‌లు తెలిపారు.

క్విజ్ పోటీల్లో పెద్ద కన్నలి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -తొట్టంబేడు: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో పెద్దకన్నలి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంఈవో కార్యాలయంలో ఆర్థిక ప్రణాళిక, బ్యాంకు సేవలు సద్వినియోగం అనే అంశంపై నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు విశాల్, జ్యోతీశ్వర్ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నలిచి రూ.5వేలు నగదు పుర స్కారం, సర్టిఫికెట్లను అందుకున్నారు. ఈ సందర్భంగా గురు వారం పాఠశాల నిర్వహించిన ప్రత్యేకకార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు దామోదరం,ఉపాధ్యాయబృందంవిద్యార్థులనుఅభినందించారు.ఈకా ర్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యవేడు మండల విద్యాశాఖ అధికారి 2గా కే.ఉష బాధ్యతలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండల విద్యాశాఖ అధికారి టూగా కే ఉష గురువారం బాధ్యతలు స్వీకరించారు.విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వం రెండవ ఎంఈఓ పోస్టులు కూడా మంజూరు చేసి ఆ మేరకు అధికారులను నియమి స్తుంది.ఇందులో భాగంగా పెనుమూరు మండలం గుత్యాయనిపల్లి జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న ఉషను సత్యవేడు మండల విద్యాశాఖ అధికారి టూగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో ఉష గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి టూగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థుల విద్య ప్రమాణాలను పెంచడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర - తిరుపతి : బైరాగిపట్టెడ సిపిఐ కార్యాల యంలో శ్రీనివాసం సిపిఐ శాఖ సభ్యుల సమావేశం వి.సతీష్‌కుమార్. అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి పి.మురళి హాజరై మాట్లాడుతూ శ్రీనివాస కాంప్లెక్స్ ప్రధాన ద్వారంవద్ద డ్రైనేజీ పొంగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు నిత్యము వేలాదిమంది యాత్రికులు స్థానికులు శ్రీని వాసన్ కాంప్లెక్స్‌లోకి వెళ్లాలన్న బయటకు రావా లన్నా ప్రధాన ద్వారం వద్ద వాహనాలు ఎక్కా లన్న నడచి వెళ్లాలన్న ముక్కులు మూసుకొని వెళ్లాల్సిన దుర్భర పరిస్థితిగా ఉందని అటు దేవస్థానం అధికారులుగానీ మరియు కార్పొరేషన్ అధికారులు గాని తమకేమీ సంబంధం లేనట్లు ఉన్నారే తప్ప సమస్యను పరిష్కరించకపోవడం శోచనీయం అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ నుండి శ్రీనివాసం కాంప్లెక్స్‌కు వెళ్లే సబ్వే అసాంఘిక కార్యక్ర మాలకు అడ్డగా మారింది రాత్రి వేళల్లో అటుగా వెళ్లాలన్న మందు బాబుల ఆగడాలకు యాత్రికులు భయాందోళనకు గురవుతు న్నారని తక్షణమే అధికారులు సమస్యలను పరిష్కరించాలని లేనిప క్షంలో ప్రజలను చైతన్యపరిచి సంబంధిత అధికారుల కార్యాల యం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ. నగరకార్యదర్శిజిల్లా.విశ్వనాథం నగర కార్యవర్గసభ్యులు ఎన్.శివ,శాఖసభ్యులు వెంకటేష్, పి.శేఖర్, పి.బద్దంభాస్కర్,కాలప్ప,గోవిందా, మధు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లు జాబితా పరిశీలనపై దృష్టి పెట్టాలి

- బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో "పులివర్తి సుధారెడ్డి"

విశాలాంధ్ర - చంద్రగిరి : అసెంబ్లీ ఎన్నికలకు ఎక్కువ సమయం లేదని.. బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు ఓటర్లు జాబితా పరిశీలనపై దృష్టి కేంద్రీకరించాలని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పేర్కొన్నారు. గురువారం చంద్రగిరి మండలం చిన్నరామాపురం పంచాయితీలో తెలుగుదే శం పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివర్తి సుధారెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 9 నెలల కాలం పార్టీకి అత్యంత కీలకమని, అలసత్వం వీడి పక్కా ప్రణాళికతో పని చేయాలని సూచించారు.ముఖ్యంగా ఓటర్ల జాబితా పరిశీలన , పార్టీ కార్యక్రమాల నిర్వహణ, నాయకుల పనితీరుపై ప్రధానంగా చర్చించారు. నియోజక వర్గంలో పార్టీ బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యలపై ఆయా నాయకులకు దిశానిర్దేశం చేశారు. నాలుగేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేదని, ప్రజల సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసిన అంశాలను.అలాగే మన అధినేత చంద్రబాబు నాయుడు మహానాడు లో ఇచ్చిన హామీలను కూడా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీడీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధైర్యం చెపుతూ ఆపదలో ఆదుకోవడమే జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర - చంద్రగిరి : ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ఇబ్బందుల్లో ఉన్నవారికి ధైర్యం చెప్పడమే జగనన్న ధ్యేయమని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది కలిగినా తమ కుటుంబ సభ్యుడిగా ఆద ఎకుంటున్న జగనన్నను ఆదరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చంద్రగిరి మండలం అగరాల గ్రామానికి చెందిన తూకాకుల సోమశేఖర్ రెడ్డి అనారో గ్యంతో బాధ పడుతుండగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సిఫార్సు మేరకు రూ.6 లక్షల చెక్కును ముఖ్యమంత్రి సహాయం నిధి నుంచి పంపించారు. ఆ చెక్కును చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేతులు మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఆపద సమయంలో ఆదుకున్న అన్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి ఈ ఆర్థిక సహాయం రావ డానికి కృషి చేసిన చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగరాల సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఐతేపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ దేవారెడ్డి, వైకాపా నాయకులు చిరంజీవి రెడ్డి, నరశింగాపురం ఎంపిటిసి అశ్విని ప్రవీణ్ కుమార్, బాలకృష్ణ, మహమ్మద్ షరీఫ్, పఠాన్ రహీం, మదన్ రెడ్డిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో దిండ్లు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ఏరియా ఆస్పత్రిలో గురువారం రోటరీ క్లబ్ వెస్ట్ ప్రెసిడెంట్ బండి ధనుంజయరెడ్డి దాతృత్వంతో 50 తలదిండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టా మని, ఇకముందు కూడా పేషంట్ల సౌక ర్యార్థం మా క్లబ్ తరపున వీలైనన్ని ఉపయోగకర కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ యూసీసీ సభ్యులు మయూరి శ్యామ్ యాదవ్, వాసు గౌడ్, హరినాథ్ రెడ్డి, వెంకటేశ్వర నాయుడు, ఆసుపత్రి సూపరింటెంట్ షారీనా, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రి పరిశీలన

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని గురు వారం గూడూరు ఆర్డీఓ ఎం. కిలణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. బుధ వారం సామాజిక మాధ్యమంలో ఏరియా ఆస్పత్రిలో నర్సుల దురుసు ప్రవర్తన అనే శీర్షికకు ఆయన స్పందించారు. ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు సుదూర ప్రాంతాల నుండి పేద రోగులు తరలి వస్తారన్నారు. పేద రోగులకు పారదర్శ కంగా సేవలందించాలని సూచించారు. ఆస్పత్రిలో మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. మరోసారి ఆస్పత్రిలో సిబ్బంది, వైద్యుల గురించి ప్రతికూల సమాచారం అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ షరీనా బేగం, ఆర్ఎంఓ, వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.

తాలిబాన్స్‌ను మించిపోతున్న వైసీపీ అరాచకాలు

చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలోని విలేకరులు సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి మాట్లా డుతూ నగరి నియోజకవర్గం లో అధికారులు తీరు మారాలని,నగిరి నియోజక వర్గంలో ఆధార్ కార్డు లేని వాళ్ళకి ప్రోటోకాల్ పాటిస్తూ ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు ప్రభుత్వ పథకాలు పంపిణి కార్యక్రమంలో పాల్గొనే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు, ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు, నాయకుల మెప్పు కోసం ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గత నాలుగేళ్లలో సుమారు 26 మంది బీసీలను వైసీపీ రౌడీలు అత్యంత కిరాతకంగా,పాశవికంగా హత్య చేశారు. వందలాది మందిపై తప్పుడు కేసులు పెట్టారు, వేలాది మందిపై దాడులకు పాల్పడ్డారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు దశాబ్దాలుగా అనుభవిస్తున్న రిజర్వేషన్ రద్దుచేసి.. రాజకీయ అవకాశాలను బీసీలకు దూరం చేశారు. రాజకీయంగా అనగదొక్కారు.బీసీల అభివృద్ధికై వినియోగించాల్సిన రూ. 75 వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారుస్వయం ఉపాధికి,సొంత కాళ్లపై నిలబడేలా చేసేందుకు ఉపయోగపడే కార్పొరేషన్లను రాజకీయ నిరుద్యోగ పునరావాస కేంద్రాలుగా మార్చి వ్యవస్థను నాశనం చేశారుబీసీలకు చెందిన 30 కిపైగాసంక్షేమపథకాలు,సామాజికాభివృద్ధి కార్యక్రమాలు రద్దు చేశారు. పల్నాడు జిల్లాలో తోటచంద్రయ్య గుండెలపై కూర్చుని కర్కశంగా గొంతు కోసి చంపారు. కుటుంబ సభ్యుని వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన కంచర్ల జల్లయ్యను నరికి చంపారు. ప్రొద్దుటూరులో నందం సుబ్బ య్యను రాళ్లతో కొట్టి,తల చితకొట్టి చంపేశారు.ప్రకాశం జిల్లా చినగంజాం లో పద్మ అనే మహిళను వివస్త్రనిచేసి ఆత్మహత్య చేసుకునేలా చేశారునిన్నటికి నిన్న బాప ట్లలో అక్కని వేధిస్తున్న వారిని అడ్డుకున్నందుకు చిన్నపిల్లోడిని కాళ్లు చేతులు కట్టేసి,నోట్లో గుడ్డలు కుక్కి, పిడుగులు గుద్ది,పెట్రోల్ పోసి తగలబెట్టే సారు రాష్ట్రంలో బీసీ వర్గీయులపైఈస్థాయిలోదాడులు,, దౌర్జన్యాలు, హత్యలు, అరాచకాలు జరుగుతున్నా.జగన్ రెడ్డి ఏరోజు కూడా స్పందించిన దాఖలాలు లేవు జగన్ రెడ్డి బీసీలకు అండగా నిలుస్తున్నాడం టూ భజన చేసే పోరుగు రాష్ట్రం నుండి వచ్చి, బీసీల హక్కుల్ని జగన్ రెడ్డికి తాకట్టు పెట్టిన ఆర్. కృష్ణ య్య, జస్టిస్ ఈశ్వరయ్య ఇంతవరకు ఎందుకు నోరు తెరవలేదు గత నాలుగే ళ్లుగా బీసీలకు జగన్ రెడ్డి అడుగడుగున అన్యాయం చేస్తూనే ఉన్నాడు. హక్కుల్ని హరిస్తూ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ బీసీ జాతి మొత్తాన్ని అనుగదొ క్కుతున్నాడు బీసీ మంత్రిని మోకాళ్ల దండ వేయించి అవమానిస్తే. ఈశ్వరయ్య, ఆర్.కృష్ణయ్య ఎక్కడు న్నారు సొంత రాష్ట్రంలోని బీసీలపై నమ్మకం లేక పొరుగు రాష్ట్రాల నుండి వచ్చి అమ్ముడు పోయిన ఆర్.కృష్ణయ్య, జస్టిస్‌ఈశ్వరయ్యకు ఏపీలోని బీసీలపై జరుగుతున్న దాడులు కనిపించవా జగన్ రెడ్డి ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తున్న బీసీలకు సిగ్గుంటే...బీసీలపై జరిగే దాడులు, దౌర్జన్యాలపై నోరు మెదపకుండా ఉన్నందుకు సిగ్గుపడాలి .నైతిక బాధ్యతగా పదవులకు రాజీనామాచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, కౌన్సిలర్ అశోక్ రాధ, నగిరి నియోజకవర్గం టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు శ్రీరామ్, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఎలుమలై రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలారెడ్డి, 26వ వార్డు టీడీపీ ఇంచార్జ్ లక్ష్మీపతి, రాష్ట్ర వన్నకుల సాధికార కమిటీ డైరెక్టర్ అయ్యప్ప, నియో జకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఇళయరాజా, 2.9 టిడిపి వార్డు అధ్యక్షులు కాశీ, రాజా,వార్డు అధికార ప్రతినిధి చిరంజీవి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్.జి పాండు, సురేష్, కుప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.